క్లుప్తంగా

600 మంది పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్




పెడన: పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఉద్యోగులు సద్వినియోగం చేసుకున్నారు. ఆదివారం మండల పరిధిలోని శ్రీవాసవి ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటరులో అదర్ పోలింగ్ అధికారు (ఓపీవో)లు 634 మందికి గాను 600 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కును వినియోగించుకున్నారని పెడన నియోజకవర్గ ఎన్నికల అధికారి పి.వెంకటరమణ తెలిపారు. శనివారం పీవోలు, ఏపీవోలు 212 పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేశారని పేర్కొన్నారు. సోమవారం పోలీస్, మెడికల్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్, ఇతర శాఖలకు చెందిన వారికి అవకాశం కల్పించామన్నారు. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు హక్కు వేసేందుకు అవకాశం ఉందన్నారు. 4, 5, 6వ తేదీలలో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయని వారుంటే 7, 8వ తేదీలలో పెడన ఈఆర్వో కార్యాలయంలో ఏర్పాటు చేసే ప్రత్యేక కౌంటరు ద్వారా పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాల్సిందిగా సూచించారు.

వైఎస్సార్ సీపీ శ్రేణుల ఎన్నికల ప్రచారం



కోడూరు: మే 13న జరిగే లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి వైఎస్సార్ సీపీ అభ్యర్థులను గెలిపించాలని ఆ పార్టీ మండల శ్రేణులు విస్తృత ప్రచారం చేశారు. ఆదివారం కోడూరులోని నాయుడుపేట, ఇస్మాయిల్ బేగ్‌పేట, హరిపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. పార్టీ నేతలు, కార్యకర్తలు ప్రతి ఇంటికీ వెళ్లి ఎమ్మెల్యేగా సింహాద్రి రమేష్ బాబు, ఎంపీగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర రావును గెలిపించాలని కోరారు. మళ్లీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే పేదలకు పూర్తిస్థాయిలో సంక్షేమ పథకాలు అందుతాయని నేతలు తెలిపారు. కూటమి నేతలు విడుదల చేసిన మేనిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని, మళ్లీ వైఎస్సార్ సీపీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. జెడ్పీటీసీ యాదవ రెడ్డి వెంకటసత్యన్నారాయణ, పార్టీ మండల కన్వీనర్ పరిశె మాధవరావు, ఎంపీటీసీలు మీసాల రాణినాంచారమ్మ, కోట పద్మావతి వరప్రసాద్, కోట సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ మేనిఫెస్టో ప్రతుల పంపిణీ



అవనిగడ్డ: అవనిగడ్డ పంచాయతీ పరిధిలోని 8వ వార్డు, పాత ఎడ్లంకలో ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు సతీమణి కెప్టెన్ లక్ష్మి, పలువురు ప్రజాప్రతినిధులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. కెప్టెన్ లక్ష్మి, ఎంపీపీ తుంగల సుమతీదేవి, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, సర్పంచ్ గొరుముచ్చుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు ఇంటింటికీ వెళ్లి పార్టీ మేనిఫెస్టోని అందజేశారు. ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబుకు, పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఎస్సీసెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నలుకుర్తి రమేష్, ఎంపీటీసీ సభ్యురాలు ఎం.జెరూషారాణి, మాజీ సర్పంచ్‌లు నలుకుర్తి పృథ్వీరాజ్, బాబూరావు, నేతలు పాల్గొన్నారు.

జగనన్నకు అండగా ఉందాం



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే అభ్యర్థి రాము, జెడ్పీ చైర్‌పర్సన్ హారిక, నాగకుమారి తదితరులు

జెడ్పీ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక విస్తృత ప్రచారం

పెడన: నిరుపేదల ఆర్థికాభ్యున్నతికి పాటుపడిన వారిలో దేశంలో అగ్రస్థానంలో నిలిచిన ముఖ్యమంత్రి ఎవరంటే మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డేనని, అటువంటి మంచి ముఖ్యమంత్రిని మళ్లీ సీఎంగా చేసుకోవడానికి మన రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుకు వేయాలని జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, వైఎస్సార్ సీపీ పెడన ఎమ్మెల్యే ఉప్పాల రమేష్ (రాము) భార్య ఉప్పాల హారిక అన్నారు. ఆదివారం ఆమె పెడన పట్టణంలోని 14, 15వ వార్డులలో విస్తృతంగా పర్యటించి ఓట్లను అభ్యర్థించారు. తొలుత ఆమె 14 వార్డులోని వినాయకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రచారాన్ని ప్రారంభించారు. అదే సమయంలో ఉప్పాల రమేష్ (రాము) కూడా హాజరై పార్టీలో చేరిన వారిని ముఖ్య నాయకులకు పరిచయం చేశారు. రాము గూడూరులో విజయీభవ యాత్రకు వెళ్లగా హారిక పట్టణంలోని ఆయా వార్డుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె ప్రతి గడపకు తిరుగుతూ అవ్వ, తాతా, బాబాయ్, పిన్ని, అక్క, అన్న అంటూ ఆప్యాయంగా పలుకరిస్తూ బాగున్నారా.. ఆరోగ్యం బాగుందా అని వాకబు చేస్తూ తప్పకుండా ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లు వేయాలని కోరుతూ ముందుకు సాగారు. ఈ సందర్భంగా ఓటర్లను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ఎంతో రాజకీయ అనుభవం ఉన్న చంద్రబాబునాయుడు మేనిఫెస్టో ప్రకటించి అమలు చేయడానికి అపసోపాలు పడుతున్నారన్నారు. అందుకు మూడు పార్టీలు కలిసి అమలు సాధ్యంకాని విధంగా మేనిఫెస్టోను ప్రకటించి ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. ల్యాండ్ టైట్లింగ్ విషయంలో కేంద్రం సూచించిన మేరకు నడుచుకుంటుంటే రాష్ట్రానికి అంటగట్టడం ఎంత వరకు సబబు అని ప్రశ్నించారు. ఆర్టీసీ ప్రయాణం మహిళలకు ఉచితం అని పేర్కొన్న బాబు యూటర్న్ తీసుకుని కేవలం జిల్లాకు మాత్రమే పరిమితం చేసే స్థితికి వచ్చారని ఎద్దేవా చేశారు. ప్రజలు నమ్మదగ్గ విధంగా పథకాలు పెట్టి అమలు చేసి చూపించిన నాయకుడు జగనన్న అని, అటువంటి జగనన్నను సీఎంగా చేసుకుందామని అన్నారు. జగనన్న ఇచ్చిన మాటకు కట్టుబడి మేనిఫెస్టోనే కాకుండా ఇతర పథకాలను పకడ్బందీగా అమలు చేసి చూపారని అన్నారు. దళారులు లేకుండా నేరుగా బ్యాంకు ఖాతాలకు ఫలాలను అందించి మంచి చేశారని గుర్తు చేశారు. మంచి చేసిన వ్యక్తికి మనమంతా అండగా ఉండి రెండు ఓట్లు ఫ్యాను గుర్తుకు వేయాలన్నారు. నా భర్త ఉప్పాల రమేష్ (రాము) ఎమ్మెల్యేగా నిలబడ్డారని, ఎంపీ అభ్యర్థిగా సింహాద్రి చంద్రశేఖరరావు పోటీ చేస్తున్నారని, వీరిద్దరినీ గెలిపించడానికి మీరు రెండు ఓట్లు కూడా ఫ్యాను గుర్తుకు వేస్తే రాష్ట్రంలో సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డి ఉంటారని స్పష్టం చేశారు. పెడన మున్సిపల్ చైర్‌పర్సన్ కటకం నాగకుమారి, కౌన్సిలర్లు కటకం ప్రసాద్, బళ్ల గంగయ్య, రెహతున్నీసా, కొనసం కరుణకుమారి, అప్సర్‌జహా, బాబులాల్, వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు బండారు మల్లికార్జునరావు, పార్టీ నాయకులు భళ్ల సాంబశివరావు, ఉమా, రామకృష్ణ, జిలానీ, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్తు కోసం జగనన్నకు ఓటేయండి

గూడూరు మండలంలో ఉప్పాల రాము విస్తృత ఎన్నికల ప్రచారం

గూడూరు: పేద, మధ్య తరగతి ప్రజల బంగారు భవిష్యత్తు కోసం వైఎస్సార్ సీపీకి ఓటు వేసి జగనన్నను మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని వైఎస్సార్ సీపీ పెడన నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ఉప్పాల రాము విజ్ఞప్తి చేశారు. విజయీభవ యాత్రలో భాగంగా గూడూరు మండలంలో ఆదివారం ఉప్పాల రాము, బందరు ఎంపీ డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు కుమారుడు రామ్‌చరణ్‌తో కలసి రోడ్ షో నిర్వహించారు. చిట్టిగూడూరు నుంచి ప్రారంభమైన యాత్ర తరకటూరుపాలెం, పర్ణశాల, తరకటూరు, మాకులవారిపాలెం, మద్దిపట్ల, కంచాకోడూరు, రాయవరం, పోలవరం, ఐదుగుళ్లపల్లి, రామన్నపేట, మల్లవోలు, ఆకుమర్రు, రామరాజుపాలెం గ్రామాల్లో సాగింది. ఈ సందర్భంగా రాము మాట్లాడుతూ ఈనెల 13న జరగనున్న ఎన్నికలలో జగనన్న పరిపాలనకు మద్దతుగా నిలబడాలన్నారు. జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి అయితేనే ప్రస్తుతం రాష్ట్రంలో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు కొనసాగుతాయన్న విషయాన్ని గమనించాలని కోరారు. ఇచ్చిన ప్రతి హామీని నిలబెట్టుకుంటూ మళ్లీ ప్రజా ఆశీర్వాదం కోసం మీ ముందుకు వచ్చామన్నారు. ఐదేళ్లలో మీకు మేలు జరిగితేనే ఓటు వేయమని దమ్ముగా అడిగిన ఏకైక నాయకుడు వైఎస్.జగన్ మోహన్‌రెడ్డి మాత్రమే అన్నారు. అలాంటి మనసున్న గొప్ప నాయకుడిని నిండు మనస్సుతో ఆశీర్వదించాలని కోరారు.

సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం..

తరకటూరులో రాము మాట్లాడుతూ జనవరిలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్ మోహన్ రెడ్డి పెడన ఇన్‌చార్జిగా నన్ను ప్రకటించారని గుర్తు చేశారు. ఆనాటి నుంచి పెడన నియోజకవర్గానికి రూ.35 కోట్ల మేర నిధులు తీసుకువచ్చి పలు సమస్యల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నానన్నారు. తరకటూరుకు సంబంధించి గుంటూరు రాస్తా రహదారి నిర్మాణానికి రూ.35 లక్షలు మంజూరు చేయించానన్నారు. ప్రధాన గ్రామం, ఎస్సీ కాలనీలోని అంతర్గత రోడ్ల అభివృద్ధికి నిదులు మంజూరు చేయించానని తెలిపారు. తాగునీటి సమస్య పరిష్కారానికి ఎన్నికల తర్వాత చర్యలు చేపడతానన్నారు. ఇప్పటికే తాను మంజూరు చేయించిన నిధులతో పలు పనులు ప్రారంభం అయ్యాయని, మరికొన్ని ఎన్నికల కోడ్ కారణంగా ఆగాయన్నారు. ఎన్నికల కోడ్ ముగిసిన వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేసే బాధ్యత తాను తీసుకుంటున్నానని ప్రకటించారు. నాగులేరు వంతెనల స్థానంలో కొత్త వంతెనల నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. రానున్న సార్వత్రిక ఎన్నికలలో పార్లమెంటు అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావును, పెడన ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను గెలిపించాలని ఆయన కోరారు. ఎంపీపీ సంగా మధుసూదనరావు, జెడ్పీటీసీ సభ్యుడు వేముల సురేష్ రంగబాబు, కేడీసీసీబీ డైరెక్టర్ మోటేపల్లి రత్నారావు, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు బూరగడ్డ శ్రీకుమార్, పార్టీ అధ్యక్షుడు పర్ణం పెదబాబు, నాయకులు గొరిపర్తి రవికుమర్, లంకా సుబ్రమ్మణ్యం, జక్కా ధర్మారాయుడు, చిన్నం వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉప్పాల రామును చిట్టిగూడూరు, తరకటూరు గ్రామాల్లో భారీ గజమాలలతో ఘన స్వాగతం పలికారు. తరకటూరులో జక్కా ధర్మారాయుడు ఆధ్వర్యంలో రైతులు భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. కారుమంచి కామేశ్వరరావు ఆధ్వర్యంలో జొన్నలరేవు నుంచి ఆకుమర్రు వరకు వందలాది ద్విచక్ర వాహనాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు.



తరకటూరులో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న ఉప్పాల రాము

జగనన్నతోనే సంక్షేమం, అభివృద్ధి

తాడేపల్లి(ఘంటసాల): బడుగు బలహీనవర్గాలకు సంక్షేమం, అభివృద్ధి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డితోనే సాధ్యమని ఘంటసాల మార్కెట్ కమిటీ చైర్మన్ వేమూరి వెంకట్రావు అన్నారు. ఘంటసాల మండలం తాడేపల్లి గ్రామంలో మూడు ఎస్సీ కాలనీల్లో వైఎస్సార్ సీపీ నేత పడమట వీరకుమార్ ఆధ్వర్యంలో మేం సిద్ధం అంటూ ఎన్నికల ప్రచారం ఆదివారం రాత్రి నిర్వహించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబును, ఎంపీ అభ్యర్థి డాక్టర్ సింహాద్రి చంద్రశేరరావులకు సీలింగ్ ఫ్యాన్‌పై రెండు ఓట్లను వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. జెడ్పీటీసీ తుమ్మల మురళి, ఎంపీటీసీ కొల్లూరి విజయ, వార్డు సభ్యులు కృష్ణవేణి, మునిపల్లి సుకన్య, సచివాలయాల మండల కన్వీనర్ వేమూరి ప్రవీణ్, పీఏసీఎస్ చైర్మన్ తాతినేని కృష్ణారావు, దోనేపూడి ప్రసాద్, జయపాల్, మేరి, కె.రాజేశ్వరి, మల్లెమ్మ, సుమలత, కుమారి, ఆలూరి లక్ష్మి, ముక్కు రజిని, కొమ్ముకూరి సుజాత, యేసమ్మ, లూదియా, శ్యామల, ప్రశాంతి, అనూష, సుజాత, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ ఇంటింటి ప్రచారం



అవనిగడ్డ: స్థానిక పంచాయతీ పరిధిలోని పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు కుటుంబ సభ్యులు, జెడ్పీటీసీ, ఎంపీపీ, సర్పంచ్ విస్తృత ప్రచారం చేశారు. ఏడవ వార్డులో ప్రచార కార్యక్రమంలో ఎమ్మెల్యే కుమార్తెలుఉజ్వల, నిశ్చల, జెడ్పీటీసీ చింతలపూడి లక్ష్మీనారాయణ, ఎంపీపీ తుంగల సుమతీదేవి, సర్పంచ్ గొరు ముచ్చు ఉమా, రేపల్లె శ్రీనివాసరావు, షేక్ నజీర్‌బాషా, ప్రజాప్రతినిధులు ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ మేనిఫెస్టోని ఇచ్చి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. ఫ్యాను గుర్తుపై రెండు ఓట్లు వేయాలని కోరారు.

హోమియో వైద్యంతో తగ్గని వ్యాధి లేదు

హోమియో వైద్యుడు పులిగడ్డ నాగేంద్రుడు

మోపిదేవి: హోమియో పతి వైద్య రంగంలో తగిన మందు వేస్తే తగ్గని వ్యాధి లేదని ప్రముఖ హోమియోపతి వైద్యుడు పులిగడ్డ నాగేంద్రుడు తెలిపారు. మోపిదేవిలో శ్రీ వల్లీదేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వరస్వామివారి సేవా భక్త మండలి ఉచిత హోమియోపతి 12వ వార్షికోత్సవం ఆదివారం సాయంత్రం నిర్వహించారు. ఎంపీపీ రావి దుర్గావాణి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వైద్యులు మాట్లాడుతూ హోమియోలో క్యాన్సర్ వంటి వ్యాధులను తగ్గించే మందులు కూడా ఉన్నట్లు తెలిపారు. ఏ మందు తీసుకున్నా నియమాలు పాటిస్తూ నమ్మకంతో చికిత్స పొందితే తప్పకుండా వ్యాధి నుంచి విముక్తులవుతారని వివరించారు. ఎంపీపీ మాట్లాడుతూ క్యాంపు నిర్వహణకు తమ వంతు సాయం అందిస్తామని హామీ ఇచ్చారు. అంతకుముందు హోమియో క్యాంపు ప్రారంభించిన కమిటీ సభ్యుల్లో ప్రస్తుతం దివంగతులైన విస్సంశెట్టి రామకృష్ణారావు, కలిదిండి రామారావు చిత్రపటాలకు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. వేములపల్లి మధుసూధనరావు, విస్సంశెట్టి చిన్నబాబు, విస్సంశెట్టి మొగలేశ్వర గుప్త, గద్దె రఘురామారావు, కోసూరు సోమేశ్వరావు, రావి సౌదామణి, కోట వేణుగోపాలరావు, సనకా రాజగోపాలరావు, గ్రామస్తులు పాల్గొన్నారు.



మోపిదేవిలో హోమియో వైద్యులను సన్మానిస్తున్న ఎంపీపీ, కమిటీ సభ్యులు

జోరుగా, హుషారుగా రోడ్ షో

నాగాయలంక: నియోజకవర్గం వైఎస్సార్ సీపీ ఆధ్వర్యంలో నాగాయలంక మండలంలో ఆదివారం నిర్వహించిన ఎన్నికల ప్రచార రోడ్ షో జోరుగా, హుషారుగా సాగింది. మండల వ్యాప్తంగా తరలివచ్చిన పార్టీశ్రేణులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కావడం తథ్యమన్న నినాదాలతో రోడ్ షో దద్దరిల్లింది. అవనిగడ్డ అసెంబ్లీ అభ్యర్థి సింహాద్రి రమేష్ బాబు జరిపిన రోడ్ షో కూటమి నేతల గుండెల్లో గుబులు రేపిందని పార్టీ మండల నాయకులు సంతోషం ప్రకటించారు. తొలుత అవనిగడ్డ నుంచి మండలానికి చేరుకున్న సింహాద్రికి వక్కపట్లవారిపాలెం గ్రామం వద్ద అవనిగడ్డ మాజీ ఎమ్మెల్యే అంబటి శ్రీహరి ప్రసాద్ (హరిబాబు) నేతృత్వంలో స్వాగతం పలికారు. కార్యకర్తలు, అభిమానులు బైక్‌ర్యాలీతో సాగుతుంటే ప్రచార రథంపై అభ్యర్థి రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే హరిబాబు తదితరులు ఓట్లు అభ్యర్థించారు. నాగాయలంక నుంచి మర్రిపాలెం మీదుగా నంగేగడ్డ, చోడవరం, తంగడదీవి, బర్రంకుల, గణపేశ్వరం, సొర్లగొంది, దీనదయాళపురం, పర్రచివర, బిల్లీగ్రాహం నగర్, ఏటిమొగ, గుల్లలమోద, పెదపాలెం, టి.కొత్తపాలెం గ్రామాలను చుట్టి మళ్లీ రోడ్ షో నాగాయలంక చేరింది. రోడ్ షోకు మహిళలు పూలు, హారతులతో బ్రహ్మరథం పట్టారు. వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విజయం తప్పదంటూ నినాదాలు చేస్తూ, పార్టీ అసెంబ్లీ, పార్లమెంట్ అభ్యర్థులు రమేష్‌బాబు, డాక్టర్ చంద్రశేఖరరావులను గెలిపించి తీరుతా మంటూ నినాదాలతో ర్యాలీ సాగింది. భోగాది వెంకట శేషగిరిరావు, కాపు కార్పొరేషన్ డైరెక్టర్ మద్ది చిన్నారి, కొక్కిలిగడ్డ శివవర్మ, ఒడుగు నరేంద్ర, బీసా బత్తుని ప్రసాద్, నంద్యాల కోటేశ్వరరావు, తోట కృష్ణ, పార్టీకి చెందిన ఎంపీటీసీ సభ్యులు, సర్పంచ్‌లు, పార్టీ వివిధ విభాగాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.



ప్రచారరథంపై నుంచి ఓట్లు అభ్యర్థిస్తున్న రమేష్‌బాబు, మాజీ ఎమ్మెల్యే అంబటి తదితరులు

జగనన్నకు తోడుగా నిలవాలి



బోడగుంట(మోపిదేవి): బడుగు, బలహీన వర్గాలకు అండగా నిలిచిన మన సీఎం వైఎస్ జగన్‌కు తోడుగా నిలవాలని అవనిగడ్డ ఎమ్మె అభ్యర్థి సింహాద్రి రమేష్‌బాబు తనయుడు యువనేత సింహాద్రి వికాస్‌బాబు అన్నారు. బోడగుంట ఎస్సీకాలనీలో ఇంటింటా ఎన్నికల ప్రచారం ఆదివారం నిర్వహించారు. జగనన్న ప్రతి ఇంటికీ చేసిన సంక్షేమం, గ్రామాభివృద్ధిని వివరించారు. ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబుకు, మచిలీపట్నం ఎంపీ అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావుకు ఫ్యాన్ గుర్తుపై రెండు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. గరికిపాటివెంకటేశ్వరావు,కారు మూరి శివనాగరాజు, కామిశెట్టి వెంకట సురేష్ బాబు, రావి రాంప్రసాద్, లింగంజగదీష్‌కుమార్, మీసాల చిట్టిబాబు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఆనాటి క్లాసులో మళ్లీ ఆనంద గీతం

చల్లపల్లి: బడి పిలిచింది. బెంచీ మళ్లీ వచ్చి కూర్చోమంది. చిన్నపుడు ఆడుకున్న ప్రాంగణం ఒక్కసారి ఇక్కడి చల్లని గాలి పీల్చుకుందువు రమ్మంది. 33 ఏళ్ల క్రితం కలిసి చదువుకున్న స్నేహితులు మళ్లీ కలిశారు. చిన్నప్పటి అల్లరి, మాస్టారు కొట్టిన దెబ్బలు, మేడంల హెచ్చరికలు గుర్తు చేసుకుని మురిసిపోయారు. చల్లపల్లిలోని ఎస్ఆర్‌వైఎస్‌పీ జూనియర్ కళాశాలలో 1991–92 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 90 మంది తమ కుటుంబ సభ్యులతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. దాదాపు 350 మంది బ్యాచ్‌గా ఆరు సెక్షన్లుగా చదువుకున్న తమ చిన్నప్పటి తరగతి గదుల్లో తమ స్నేహితులు, బెంచిమేట్లు, కుటుంబ సభ్యులతో సందడి చేశారు. తమకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను ఆహ్వానించి ఘనంగా సత్కరించి ఆశీస్సులు తీసుకున్నారు.



1991-92 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు

జగన్‌తోనే పేదలకు భరోసా



37వ డివిజన్ రాజుపేట రోడ్‌షోలో ప్రజలకు నమస్కరిస్తున్న పేర్ని కిట్టు

రోడ్ షోలో పేర్ని కిట్టు

మచిలీపట్నం టౌన్: వైఎస్సార్ సీపీ మచిలీపట్నం అసెంబ్లీ అభ్యర్థి పేర్ని కృష్ణమూర్తి (కిట్టు) ఎన్నికల ప్రచారంలో దూసుకుపోతున్నారు. ఎన్నికల ప్రచార గడువు ఇంకా ఐదు రోజులే ఉండటంతో ప్రచారంలో వేగం పెంచి నియోజకవర్గంలో రోడ్ షోలతో సుడిగాలి ప్రచారం చేస్తూ ప్రజల్ని కలుసుకునే ప్రయత్నం చేస్తూ ముందుకు సాగుతున్నారు. ప్రచార రథంపై ఎన్నికల ప్రచారానికి విచ్చేస్తున్న పేర్ని కిట్టుకు నియోజకవర్గ ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. పేర్ని కిట్టుపై ఉన్న ప్రేమాభిమానాలతో ప్రజలు, ముఖ్యంగా మహిళలు విజయ హారతులు ఇస్తూ, తిలకం దిద్దుతూ, గజమాలలు, పూల మాలలు వేస్తూ, పూల కిరీటాలు పెడుతూ అపూర్వ స్వాగతం పలుకుతున్నారు. గుమ్మడి కాయలతో మహిళలు దిష్టి తీస్తున్నారు. ప్రచార రథంపై నుంచి పేర్ని కిట్టు ప్రజలకు నమస్కరిస్తూ, ఎన్నికల గుర్తు ఫ్యాన్‌ను చూపుతూ, పార్టీ నాయకుల, కార్యకర్తల బైక్ ర్యాలీ నడుమ ముందుకు సాగుతున్నారు. ఈ నెల 1వ తేదీ నుంచి నగరంలోని 1వ డివిజన్ నుంచి రోడ్‌షోను ప్రారంభించి రోజుకు 10 డివిజన్‌లలో నిర్వహిస్తున్నారు. ఆదివారం స్థానిక 36వ డివిజన్ రాజుపేటలో నిర్వహించిన రోడ్‌షోకు ఆ డివిజన్ ప్రజలు అడుగడుగునా స్వాగతం పలికారు. సందడి చేస్తూ రోడ్ షో నిర్వహించారు. ఆ డివిజన్ కార్పొరేటర్ మాచవరపు రాంప్రసాద్, కో ఆప్షన్ సభ్యురాలు మట్టా తులసిలు పేర్ని కిట్టుకు గజమాలలు, పూల కిరీటంతో సత్కరించి స్వాగతం పలికారు. అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ జవ్వాది రాంబాబు క్రేన్ సాయంతో గజ పూలమాలను వేశారు. రాంబాబు మనుమరాలు (మూడు నెలలు)ను పేర్ని కిట్టు ముద్దాడారు.

కోవిడ్‌లో వెన్నంటి ఉన్న నిన్నే గెలిపించుకుంటాం..

కోవిడ్ సమయంలో వెన్నంటే ఉన్న మీకు తప్ప ఇంకెవరికి ఓటేస్తామని నియోజకవర్గ ప్రజలు పేర్ని కిట్టుతో పేర్కొంటుండటం గమనార్హం. ఎమ్మెల్యే పేర్ని వెంకట్రామయ్య (నాని), పేర్ని కిట్టు మాత్రమే కోవిడ్ సహాయక చర్యల్లో పాల్గొన్నారని ప్రజలు గుర్తు చేస్తున్నారు. రాజకీయాల్లోకి వచ్చిన తక్కువ సమయంలోనే పేర్ని కిట్టు ఎంతో అనుభవం ఉన్న వ్యక్తిలా పరిణితి చెందాడని కితాబిస్తున్నారు. ప్రజలతో మమేకమవ్వటంతో పాటు చెప్పే సమస్యలను ఓపిగ్గా వినటం, వాటిని ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు కృషి చేశారని ప్రజలు పేర్కొంటున్నారు.

జగన్ మరోసారి సీఎం కావాలి..

సీఎం జగన్‌మోహన్‌రెడ్డే మరోసారి ముఖ్యమంత్రి అయితేనే పేదలకు భరోసా కలుగుతుందని పేర్ని కిట్టు పేర్కొన్నారు. ఆదివారం జరిగిన రోడ్‌షో సందర్భంగా ఆయన మాట్లాడారు. గత 59 నెలలుగా పాలన చేస్తున్న జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలోని పలు వర్గాల పేద ప్రజలను నవరత్న పథకాలతో ఎంతో ఆదుకున్నారన్నారు. కూటమి అభ్యర్థులకు ఓటేస్తే సంక్షేమ పథకాలను కోల్పోయే పరిస్థితి ఉందన్నారు.

భక్తిశ్రద్ధలతో కల్యాణోత్సవం



గణపేశ్వరం(నాగాయలంక): మండల పరిధిలోని గణపేశ్వరంలో ప్రాచీన చారిత్రిక ప్రసిద్ధిగల శ్రీదుర్గా–గణేశ్వర స్వామి, శ్రీపార్వతీ – సంగమేశ్వరస్వామి వార్ల కల్యాణోత్సవాలు ఆదివారం శాస్త్రోక్తంగా ఆరంభమయ్యాయి. కార్యనిర్వహణాధికారి సీహెచ్.సుధాకరరావు పర్యవేక్షణలో అర్చకులు పి.నాగ వెంకట సాయిశర్మ, పోతుకూచి సత్యనారాయణ బ్రహ్మత్వంలో తొలుత పుణ్యాహవాచన, గణపతిపూజ తదితర విశేష కార్యక్రమాలు జరిపారు. తదుపరి దుర్గా–గణేశ్వరస్వామి, పార్వతీ–సంగమేశ్వరస్వామి వార్లను పెండ్లికుమారుడు, పెండ్లికుమార్తెలను చేశారు. రాత్రికి యాగశాల ప్రవేశం, అంకురారోపణం, ధ్వజారోహణం, బలిహరణ కార్యక్రమాలు జరిగాయి. ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మండల శ్రీరామచంద్రమూర్తి (రాంబాబు) పూజాదికములు జరిపారు. గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకే ప్రజల మద్దతు

చల్లపల్లి: ప్రజల మద్దతు వైఎస్సార్ సీపీకే ఉందని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు బావమరిది తాతినేని రమేష్ అన్నారు. ఆదివారం సాయంత్రం రమేష్ బాబు ఆధ్వర్యంలో స్థానిక పార్వతమ్మ తోట, సాగర్ థియేటర్ రోడ్డు, బందరు రోడ్డు పరిసర ప్రాంతాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి కరపత్రాలు అందించి ఓట్లు అభ్యర్థించారు. రెండు ఓట్లు ఫ్యాన్ గుర్తుపై వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు డాక్టర్ సింహాద్రి చంద్రశేఖరరావు, సింహాద్రి రమేష్ బాబులను గెలిపించాలని కోరారు.

టీడీపీ, జనసేన నుంచి వైఎస్సార్ సీపీలో చేరిక

అవనిగడ్డ: మోపిదేవి మండలం కె.కొత్తపాలెంకు చెందిన టీడీపీ, జనసేనకు చెందిన 20 కుటుంబాలు వైఎస్సార్ సీపీలో చేరారు. స్థానిక పార్టీ కార్యాలయం వద్ద ఆదివారం జరిగిన కార్యక్రమంలో వార్డు సభ్యులు అరుంబాక పోతరాజు (రంగా)తో పాటు కొక్కిలిగడ్డ వెంకటేశ్వరరావు, బుర్రే దేవేందరరావుతో పాటు మరికొంతమందికి వైఎస్సార్ సీపీ రైతు విభాగం జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు నరసింహారావు పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, ఎంపీటీసీ వర్రే నరేష్, స్థానిక నాయకులు బుర్రే మరియదాసు, శ్యాంసన్, రాంప్రసాద్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు పాల్గొన్నారు.



జనసేన, టీడీపీ నుంచి వచ్చిన వారికి పార్టీ కండువాలు కప్పుతున్న జోనల్ ఇన్‌చార్జి కడవకొల్లు